క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీలో చేరిక



శంకర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోదండరెడ్డి తదితరులు

నల్లగొండ టౌన్ : బీఆర్ఎస్ నాయకుడు ఆదిమల్ల శంకర్ సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జాయినింగ్ కమిటీ చైర్మన్ కోదండరెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజగ్గారెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో దున్న ఏడుకొండల్, గణేష్, రమేష్, నాగార్జున, వెంకటేశ్వర్లు, వెంకన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా



రాజీనామా చేసి మాట్లాడుతున్న రవి

నల్లగొండ రూరల్ : బీజేపీ క్రియాశీలక, సాధారణ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మండలంలోని ఖాజిరామారం గ్రామానికి చెందిన పాలకూరి రవి తెలిపారు. సోమవారం స్థానిక బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీసీ కులసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రం మొత్తం తిరిగి బీసీలపై జరుగుతున్న దాడులను ప్రధాని దృష్టికి తీసుకపోతామని తెలిపారు.

మేడే వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నకిరేకల్ : భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామగ్రామాన మేడే వేడుకలను అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లానాయకులు ఇందూరు సాగర్ కోరారు. నకిరేకల్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం మేడే వారోత్సవాల ప్రచార పోస్టర్‌ను వారు విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు, పిట్టల అనిల్, పోలే పవన్, రాముల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

మర్రిగూడ: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి వాహనాన్ని తప్పకుండా తనిఖీ చేయాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని తిరగండ్లపల్లి చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ కె.రంగారెడ్డితో కలిసి రికార్డులను పరిశీలించి వాహనాల తనిఖీ నిర్వహించారు. వారి వెంట సూపరింటెండెంట్ యాకుబ్ ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

నార్కట్‌పల్లి : మండలంలోని నెమ్మాని గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంట నర్సిరెడ్డితో పాటు మరికొందరు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ పార్టీలో చేరే విషయం స్థానికులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయాల కోసమే టీజేఎస్ ఏర్పాటు

నల్లగొండ రూరల్ : రాష్ట్రంలో ప్రత్యామన్నయ రాజకీయాల కోసమే తెలంగాణ జనసమితి పార్టీ ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటుతో నిరుద్యోగ సమస్య పరిష్కారమైతుందని భావిస్తే కేవలం కేసీఆర్ కుటుంబానికే అన్ని వనరులు దక్కాయని తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వర్ రావు, క్రాంతి, జగన్నాథం, కిరణ్, వీరానాయక్, అంజనేయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనుల పరిశీలన

నల్లగొండ రూరల్ : పాఠశాల్లో జరుగుతున్న అధునికీకరణ పనులను డీఈఓ భిక్షపతి సోమవారం పరిశీలించారు. నల్లగొండ మండలంలోని జికె అన్నారం, రసూల్‌పూర్ గ్రామాల్లోని పాఠశాల్లో విద్యుదీకరణ, తాగునీటి వసతి పనులను పరిశీలించి జూన్ వరకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు.

బస్టాండ్లలో సౌకర్యాలు కల్పిస్తున్నాం

నార్కట్‌పల్లి : ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికులకు మౌలిక సదుపాయలు కల్పిస్తున్నామని ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. సోమవారం నార్కట్‌పల్లి బస్టాండ్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్టాండ్‌లో ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వెంకటేశ్వరచారి, శ్రీనివాస్ ఉన్నారు.

కారు, కమలం కనుమరుగు



మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రంలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి



శాలిగౌరారంలో సోమవారం రాత్రి జరిగిన కార్నర్ మీటింగ్‌కు హాజరైన జనం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

శాలిగౌరారం : పార్లమెంట్ ఎన్నికల్లో కారు, కమలం కనుమరుగు కాకతప్పదని మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచార ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని అధికారం చేపట్టిన కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.5 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. స్థానికుడైన కిరణ్‌కుమార్‌రెడ్డిని మండల ప్రజలు మూకుమ్మడిగా ఓట్లేసి గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడైనా సరే అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌పాలనతోనే సాధ్యమని, అన్నారు. అనంతరం పెర్కకొండారం ఎంపీటీసీ భీమన బోయిన పుష్ప బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్నర్‌మీటింగ్‌లో ఆపార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు అన్నెబోయిన సుధాకర్, పాదూరి శంకర్‌రెడ్డి, బండపల్లి కొమరయ్య, ఎర్ర చైతన్య, చింత ధనుంజయ్య, షేక్ జహంగీర్, చామల మహేందర్‌రెడ్డి, నోముల జనార్దన్, షేక్‌ఇంతియాజ్, నూక కిరణ్‌యాదవ్, లింగయ్య, మల్లయ్య, లక్ష్మారెడ్డి, రవి, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల: ప్రజలను మోసిగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. చిట్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీలలో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. మే13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. రాష్ట్రంతో పాటు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్న చేనేత కార్మికుల కుటుంబాల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. చేనేత సహకార సంఘాల వద్ద ఉన్న స్టాక్‌ను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. మృతి చెందిన చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు యాదవ్, నాయకులు పొన్నం లక్ష్మయ్యగౌడ్, కందాటి రమేష్‌రెడ్డి, పొల్లేపల్లి సత్యనారాయణ, కోనేటి ఎల్లయ్య, జగిని భిక్షంరెడ్డి, పోకల రాములు, ఆగు అశోక్, కూనురు శంకర్, ఆవుల ఆనంద్ పాల్గొన్నారు.

ప్రజా చైతన్యంలో న్యాయవాదుల పాత్ర కీలకం

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల కృష్ణారెడ్డి

నల్లగొండ టూటౌన్ : ప్రజలను చైతన్య పర్చడంలో న్యాయవాదుల పాత్ర కీలకమని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా కోర్టులో సోమవారం నిర్వహించిన బార్ అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక న్యాయవాదిగా నల్లకోటు వెనుక ఉన్న కష్టాలు తనకు తెలుసని అన్నారు. న్యాయవాదులందరు తనకు సంపూర్ణ మద్దతు తెలియజేసి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సిరిగిరి వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ గిరి లింగయ్యగౌడ్, న్యాయవాదులు మునగాల నారాయణ, నేతి రఘుపతి, లొడంగి గోవర్దన్, కె.జవహర్‌లాల్, జి.జవహర్‌లాల్, జి.వెంకటేశ్వర్లు, మామిడి బాలయ్య, ప్రమీల, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని శ్రీ షిర్డీసాయి, జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి నవమి వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభయ్యాయి. మొదటి రోజు ఆలయ పూజారి దుర్గి మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ దేవి అమ్మవారికి అభిషేకాలు, అలంకరణ, శ్రీ మహాగణపతి పూజ, పుణ్యావాచనం, మండపారాధన పూజలు నిర్వహించారు. కొండూరు పద్మావతి సౌందర్యలహరి వారిచే సౌందర్య లహరి, దక్షిణామూర్తి స్తోత్రం పారాయణం మహిళా భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం 700మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాట మధసూధన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు తోనుపునూరి శ్రీనివాస్, రాంబాబు. బాణాల రాంరెడ్డి, వలిశెట్టి స్వప్న, కందగట్ల మమత, వీరవెల్లి రఘునాథ్, బండారు వేణుగోపాల్, పిల్లలు మర్రి సునీత, శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, దేవరశెట్టి మధుసూదన్, కూరెళ్ల శ్రీనివాస్, బ్రహ్మదేవర వేణు పాల్గొన్నారు.

యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా వచ్చే నెల రెండో వారంలో నిర్వహించనున్న బీజేవైఎం యువ సమ్మేళనం జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధికారప్రతినిధి చిల్లంచర్ల అభి కోరారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన బీజేవైఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని, అదే బాటలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిరుద్యోగులకు చేసిన మోసాలను ప్రతి యువకుడికి తెలియజేస్తామని తెలిపారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు రేవెల్లి కిరణ్, భరత్, నేరేళ్ల అజయ్, శాంతిస్వరూప్, శ్రీకాంత్, చింతరెడ్డి లోహిత్‌రెడ్డి, కడియం సైదులు, అనుముల దేవి, గోపిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప దేవాలయ ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మందుల బీరప్ప, ఎంపీటీసీ మిర్యాల బీరప్పలక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ వల్లూరి పద్మాలింగయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

నకిరేకల్ : సీపీఎం ఎంపీ అభ్యర్థి జంహగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకురాలు కందాల ప్రమీల కోరారు. నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామంలో సోమవారం ఆమె ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి సీపీఎం అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకుల్ను ఎల్లయ్య,పాల్గొన్నారు.

మర్రిగూడ: భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు సోమవారం శివన్నగూడలో ప్రచారం నిర్వహించారు. గకార్యక్రమంలో మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మైల సత్తయ్య, సాప్పరి హనుమంతు, చాపల సాలయ్య, భారతమ్మ పాల్గొన్నారు.

చండూరు : భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించే పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో భువనగిరి సీపీఎం అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుల ధనంజయ గౌడ్, బోడంగి పర్తి గ్రామ శాఖ కార్యదర్శి గౌసియా బేగం పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజా నాయకుడు సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గ నాగయ్య అన్నారు. సోమవారం మండలంలోని అయిటిపాములలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొజ్జ చిన్న వెంకులు, ఇటికాల సురేందర్ ఉన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతు ఇవ్వాలి



చిట్యాల : శివనేనిగూడెంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు కోరారు. చిట్యాల మున్సిపాలిటీలోని శివనేనిగూడెం(ఒకటవ వార్డు)లో సోమవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని ఓటర్లకు వివరించారు. 111 పోలింగ్ బూత్ కోఆర్డినేటర్ గుండాల నరేష్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు కన్నెబోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కన్నెబోయిన మహాలింగం, చికిలంమెట్ల అశోక్, బొడిగె అశోక్‌గౌడ్, గంజి గోవర్ధన్, దామరోజు నాగరాజుచారి, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

మునుగోడు: బీజేపీతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ జిల్లా నాయకుడు బోడ్డు నాగరాజు గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురంలో సామవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల సమయంలో హామీలు ఇస్తాయి తప్ప వాటిలో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయవన్నారు. బీజేపీ పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏర్పుల నగేష్, ఎండీ సాజిద్, మేకల మహేష్, గొనుకొండ శివ, వట్టికోటి గణేష్, యాట నరేష్, రేవెల్లి అనిల్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

మర్రిగూడ: భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని రాంరెడ్డిపల్లి, ఖుదాబాక్షపల్లి, మర్రిగూడ గ్రామాల్లో సోమవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్



రోగులతో మాట్లాడుతున్న డాక్టర్ మాతృనాయక్

నకిరేకల్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఆస్పత్రుల సమన్వయ కర్త (డీసీహెచ్ఎస్) డాక్టర్ మాతృనాయక్ ఆదేశించారు. నకిరేకల్‌లోని ఏరియా ఆస్పత్రిని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు మంచి నీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డెలీవరీ వార్డులో కూలర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్లు శ్రీనాథ్‌నాయుడు, సునీత, కాంపాటి శ్యామ్ తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించాలి



మాట్లాడుతున్న నెల్లి కంటి సత్యం

చండూరు : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకే కాంగ్రెస్ అభ్యర్థులను సీపీఐ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడో సారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే దేశ రక్షణకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. మంగళవారం చండూరులో నిర్వహించే భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రోడ్ షో లో సీపీఐ శ్రేణులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో నాయకులు తిప్పర్తి రాములు, నలపరాజు రామలింగయ్య, నలపరాజు సతీష్ కుమార్, పల్లె యాదయ్య, జెల్లా శ్రీను, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, ఊషయ్య, గంటా రమేష్, బండమీది వెంకన్న పాల్గొన్నారు

వైభవంగా కంఠమహేశ్వరస్వామి వార్షికోత్సవాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

చిట్యాల: పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఈ వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి శ్రీ సురామాంబ కంఠమహేశ్వరస్వామికి బోనాలు సమర్పించారు. అందంగా అలంకరించిన బోనాలలతో డప్పు చప్పులు, మంగళ వాయిద్యాలతో పట్టణంలోని శ్రీకనకదుర్గా ఆలయం వద్దకు అనంతరం పట్టణ శివారులోని శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం బోనాలను ఆలయంలో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు కునూరు సంజయ్‌దాస్‌గౌడ్‌తో పాటు కుల పెద్దలు, యువతి, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



చిన్నారులకు సామగ్రి అందజేస్తున్న శ్రీనివాస్

చిట్యాల: వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎంచుకున్న రంగంలో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ్య పాఠ్య పుస్తక చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్ సూచించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనువాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రముఖ కథా రచయిత కె.రవితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రలేఖనంలోని మెలకువలను, చిత్రాల లైనింగ్ తీసుకునేది, రంగులు వేసే విధానంపై చిన్నారులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు చిత్రలేఖనం సామగ్రిని అందజేశారు. అనంతరం వారిని గ్రంథాలయ అధ్యక్షుడు శ్రీనువాస్ శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు ఎల్లంకి లక్ష్మణాచారి, గ్రంథ పాఠకులు గోపగోని శ్రీనివాస్, గరిషే చిట్టిబాబు, శేషగిరి, బూరుగు గోపి కృష్ణ, బోడిగె కీర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న కరెస్పాండెంట్ శేఖర్

చండూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ 2023–2024 ఫలితాల్లో కృష్ణవేణి పాఠశాలకు చెందిన గంగోత్రి బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు, ఎంపీసీ విభాగంలో మహమ్మద్ మోహిత్ పాషా, దీక్షిత 470 మార్కులకు గాను 466లతో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఆ విద్యార్థులను సోమవారం పాఠశాలలో కరెస్పాండెంట్ జి.చంద్రశేఖర్ సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహబూబ్ అలీ, వైస్ ప్రిన్సిపాల్ మిల్కీ రాజు పాల్గొన్నారు.

గుత్తా క్యాంపు కార్యాలయం వద్ద సంబరాలు



గుత్తా క్యాంపు కార్యాలయం వద్ద మిఠాయిలు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా గుత్తా అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు ఆయన క్యాంపు కార్యాలయం వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అయితగాని స్వామిగౌడ్, యామ దయాకర్, నాగులంచ వెంకటేశ్వర్‌రావు, శ్రీరామదాసు హరికృష్ణ, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, చిలకరాజు శ్రీనివాస్, హన్ను, దుబ్బ అశోక్‌సుందర్, పసల శౌరయ్య, బకరం వెంకన్న, చెనగాని యాదగిరి, నాంపల్లి శ్రీనివాస్, బొంత శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడలతోనే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు



సమ్మర్ క్యాంపు ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్

నల్లగొండ టూటౌన్: క్రీడా పోటీలతోనే యువతకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని హాకీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. నల్లగొండ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మేకల అవుట్‌డోర్ స్టేడియంలో ఉచిత సమ్మర్ కోచింగ్ హాకీ క్యాంపును సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా హాకీ అసోసియేషన్ 18 మంది జాతీయ క్రీడాకారులను తయారు చేయడం అభినందనీయమన్నారు. హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూతురు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం, చైర్మన్ కూతురు లక్ష్మారెడ్డి, శ్రీనివాస చారి,శేఖర్ పాల్గొన్నారు.

బీరప్ప ఆలయంలో బీఆర్ఎస్ నేతల పూజలు

మునుగోడు: మండలంలోని కొరటికల్‌లో కురుమ్మ కులస్తులు ఆదివారం జరుపుకున్న బీరప్ప బోనాల పండుగకు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాల లక్ష్మమ్మబీరప్ప వల్లూరి పద్మలింగయ్య, నాయకులు మందుల సత్యం,విజయ్, యడవల్లి సురేష్ పాల్గొన్నారు.

వైద్యవృత్తి ఎంతో పవిత్రమైంది



అన్నమ్మ దంపతులను సత్కరిస్తున్న డీఎంహెచ్ఓ

నల్లగొండ టౌన్ : వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు అన్నారు. సోమవారం కొండమల్లెపల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమ్మ లూర్దురాజు దంపతులను సన్మానించి మాట్లాడారు. ఏఎన్ఎంగా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా అన్నమ్మ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ఎంతోమందికి ప్రాణాలు పోసిందన్నారు. కార్యక్రమంలోడిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డీఐఓపద్మ, డాక్టర్ రూపిక ,ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, మోగరాల శ్రీనివాస్, మధు, అంజయ్యగౌడ్, మనోజ్‌రెడ్డి, జమాలుద్దీన్, మేరీ పాల్గొన్నారు.